“సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ అయిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు “మీలో ప్రతి ఒక్కరి సృష్టి అతడి తల్లి గర్భములో నలభై దినములు, నలభై రాత్రులు (అతడి శరీరానికి కావలసిన వాటిని) సమీకరించడం ద్వారా జరుగుతుంది

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ అయిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు “మీలో ప్రతి ఒక్కరి సృష్టి అతడి తల్లి గర్భములో నలభై దినములు, నలభై రాత్రులు (అతడి శరీరానికి కావలసిన వాటిని) సమీకరించడం ద్వారా జరుగుతుంది. తరువాత అంతే కాలము కొరకు (40 దినముల కొరకు) అతడు ఒక రక్తపు ముద్దలా అవుతాడు. తరువాత అతడు అంతే కాలం కొరకు ఒక మాంసపు ముద్దలా అవుతాడు. అపుడు (అల్లాహ్ తరఫున) ఒక దైవదూత అతని వద్దకు పంపబడతాడు. అతడు నాలుగు విషయాలు రాయుట కొరకు ఆఙ్ఞాపించ బడతాడు; అతడి జీవనోపాధి, అతని జీవనకాలము (అతడు ఎంత కాలం జీవిస్తాడు, ఎప్పుడు మరణిస్తాడు), అతడి ఆచరణలు మరియు అతడు చెడ్డవాడా లేక ధన్యజీవియా అనే విషయాలు. అపుడు అతని లోనికి ఆత్మ ఊదబడుతుంది. మీలో ఎవరైనా స్వర్గవాసుల లక్షణమైన సత్కార్యాలు అంత వరకు చేస్తూ ఉంటాడు, ఎంతవరకూ అంటే అతనికీ స్వర్గానికీ మధ్య కేవలం ఒక మూరెడు దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు అతడి కొరకు రాయబడినది అతడిని అధిగమిస్తుంది. అపుడు అతడు నరకవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు నరకాగ్ని లోనికి ప్రవేశిస్తాడు. అలాగే మీలో ఎవరైనా నరకవాసుల లక్షణమైన పాపకార్యాలు అంత వరకు చేస్తూ ఉంటాడు, ఎంతవరకూ అంటే అతనికీ నరకానికీ మధ్య కేవలం ఒక మూరెడు దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు అతడి కొరకు రాయబడినది అతడిని అధిగమిస్తుంది. అపుడు అతడు స్వర్గవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు
దాని లోనికి ప్రవేశిస్తాడు. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ఇబ్న్ మస్’ఊద్ రజియల్లాహు అన్హుమా ఇలా అంటున్నారు: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఒక విషయం తెలియ జేసారు. ఆయన సత్యసంధుడూ, అత్యంత విశ్వసనీయుడూ, అలా అని అల్లాహ్ కూడా ధృవపరిచినాడు. ఆయన ఇలా అన్నారు: మీలో ప్రతి ఒక్కరి సృష్టి (దానికి కావలసిన విషయాల) సమీకరణ ద్వారా జరుగుతుంది. మనిషి తన భార్యతో సంభోగించినపుడు ఆమె గర్భములో చిందిన అతడి వీర్యము నుండి ఒక ‘నుత్ఫహ్’ (వీర్యములో ఫలవంతమైన చిన్న భాగము) నలభై దినములలో సమీకరించబడుతుంది. తరువాత అది ఒక జలగ మాదిరి గోచరించే, మరియు స్తబ్దముగా ఉన్న మందమైన రక్తపు ముద్దగా మారుతుంది. ఇది రెండవ నలభై దినముల కాలములో జరుగుతుంది. తరువాత అది మందముగా, దొడ్డుగా ఉండే, మరియు నమల బడిన ఒక మాంసపు ముద్దగా అవుతుంది. ఇది మూడవ నలభై దినముల కాలములో జరుగుతుంది. తరువాత, చివరి నలభై దినములలో చివరి భాగము ముగిసిన తరువాత అతని లోనికి ఆత్మను ఊదడానికి అల్లాహ్ ఒక దైవదూతను పంపుతాడు. ప్రభువైన అల్లాహ్ అతనికి సంబంధించి నాలుగు ఆజ్ఞలు రాయమని ఆ దైవదూతను ఆదేశిస్తాడు: అతని జీవనోపాధిని గురించి – అతడి జీవిత కాలములో అల్లాహ్ అనుగ్రహాల నుండి ఏ అనుగ్రహాలను ఎంత మొత్తములో పొందుతాడు అనే వాటి గురించి; అతడి జీవితకాలమును గురించి – ఈ ప్రపంచములో అతడు ఎంతకాలము

నివసిస్తాడు అనే విషయము. అతడి ఆచరణలను గురించి – అతడు ఎలాంటి వాడు? అవినీతిపరుడా, చెడ్డవాడా; లేక ధన్య జీవా (పుణ్యాత్ముడా) అనే విషయం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒట్టు పెట్టుకుని మరీ ఇలా అన్నారు – నిశ్చయంగా ఒక మనిషి స్వర్గవాసుల ఆచరణలను చేస్తూ ఉంటాడు. అతడు చేసేవన్నీ మంచిపనులు, సత్కార్యాలు అయి ఉంటాయి. ప్రజలకు అలాగే కనపడుతాడు. ఆ విధంగా అతడు ఎంత వరకూ అలా ఉంటాడూ అంటే, భూమి నుండి అతనికీ స్వర్గానికీ మధ్య కేవలం ఒక మూర అంత దూరం మాత్రమే మిగిలి ఉంటుంది. అపుడు (విధివ్రాత) గ్రంథములో అతని కొరకు రాయబడిన ‘ఖద్ర్’ అతడిని అధిగమిస్తుంది. అతడు నరకవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు. అదే అతని ముగింపు అవుతుంది, మరియు అతడు నరకం లోనికి ప్రవేశిస్తాడు. ఎందుకంటే, అతని సదాచరణలు స్వీకరించబడడానికి నియమం ఏమిటంటే అతడు వాటిపై స్థిరంగా ఉండాలి, వాటి నుండి ఇతర ఆచరణలకు మరల రాదు. మరో వైపు, జనులలో నుండి ఒకడు నరకవాసుల ఆచరణలను చేస్తూ ఉంటాడు. ఎంతవరకూ అంటే, ఇక అతడు నరకం లోనికి ప్రవేశిస్తాడు, భూమిపైనుండి అతనికీ నరకానికీ మధ్య కేవలం ఒక మూర దూరం మాత్రమే మిగిలి ఉంటుది. అపుడు (విధివ్రాత) గ్రంథములో అతని కొరకు రాయబడిన ‘ఖద్ర్’ అతడిని అధిగమిస్తుంది. అతడు స్వర్గవాసుల ఆచరణలను ఆచరించడం మొదలు పెడతాడు, మరియు అతడు స్వర్గము లోనికి ప్రవేశిస్తాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/65037